పుట్టగొడుగుల్లా

బెల్టుషాపులు

- కూటమి నేతల కనుసన్నల్లోనే ఏర్పాటు
- ప్రేక్షక పాత్రలో ఎక్సైజ్ అధికారులు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

గత పాలకులు ప్రభుత్వం ఆధ్వర్యంలోనే మద్యం దుకాణాలను నడిపించారు. దీనిపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తినా ధరలు విపరీతంగా పెంచేసి మద్యం అమ్మకాలను జోరుగా సాగించారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం సైతం మద్యం అమ్మకాలు విచ్చలవిడిగా సాగించేందుకు గేట్లు ఎత్తేసిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం మారిన తర్వాత మద్యం విధానంలో మార్పులు తెచ్చారు. గతంలో ప్రభుత్వం ఆధ్యర్యంలో మద్యం అమ్మకాలు సాగగా, ఇప్పుడు ప్రయివేటుకు అప్పగించారు. ఈ నెల 16 నుంచి నూతన మద్యం పాలసీ అమల్లోకి వచ్చింది. ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా ప్రయివేటు షాపుల్లో మద్యం అమ్మకాలు ప్రారంభమయ్యాయి. కొత్తగా మద్యం దుకాణం దక్కించుకున్నవారు నాన్ రిఫండబుల్ ఫండ్ కింద రూ.రెండు లక్షలు చెల్లించారు. రెండేళ్లలో రూ.60 లక్షలు లైసెన్స్ ఫీజు కింద చెల్లించాల్సి ఉంది. పెట్టిన సొమ్ము రాబట్టుకోవడంతోపాటు భారీగా లాభాలు ఆర్జించేందుకు వ్యాపారులు, నేతలు ప్రణాళికలు రచించారు. ప్రభుత్వం లాటరీ ద్వారా కేటాయించిన మద్యం దుకాణ పరిధిలో పెద్దఎత్తున బెల్టుషాపులు ఏర్పాటు చేస్తున్న పరిస్థితి కన్పిస్తోంది.

ఒక్కో షాపుకు రూ.లక్ష వసూలు

గ్రామాల్లో ప్రాంతాలవారీగా బెల్టు షాపులు ఏర్పాటు చేస్తున్నారు. బెల్టుషాపులకు సైతం పెద్దఎత్తున పోటీ సాగుతోంది. స్థానిక అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లో ఈ ప్రక్రియ సాగుతోంది. బెల్టుషాపు ఎవరికివ్వాలో ప్రజాప్రతినిధులే నిర్ణయిస్తున్న పరిస్థితి ఉంది. బెల్టుషాపు కేటాయించిన వారి నుంచి రూ.లక్ష వసూలు చేస్తున్నారు. ఒక అధికారిక మద్యం దుకాణం పరిధిలో తక్కువగా లెక్కించినా 20కుపైగా బెల్టు దుకాణాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలుస్తోంది. బెల్టు దుకాణాలు ఏర్పాటు చేసిన వ్యక్తులు క్వార్టర్ బాటిల్‌కు రూ.20 నుంచి రూ.30 అదనంగా ధర వసూలు చేసేందుకు నిర్ణయించారు. వీరికి ముందుగా 40 నుంచి 50 వరకూ మద్యం బాటిల్స్ ఇస్తున్నారు. అమ్మకాలను బట్టి బాటిల్స్ అందించేందుకు ఒప్పందాలు కుదుర్చుకున్నారు. బెల్టు షాపుల ఏర్పాటుతో మద్యం ప్రతి వీధికీ, ప్రతి పేటకు చేరుతున్న పరిస్థితి ఉంది. జనాలను తాగుబోతులుగా మార్చే ప్రయత్నం స్పష్టంగా కన్పిస్తోంది. బెల్టు దుకాణాల ఏర్పాటుపై ఎక్సైజ్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు విన్పిస్తున్నాయి. లాటరీ ద్వారా మద్యం దుకాణం దక్కించుకున్న వ్యక్తికి తక్కువగా లెక్కించినా రూ.కోటి వరకూ ఖర్చవుతుందని, సొమ్ము రాబట్టుకోవాలంటే బెల్టుషాపులు తప్పనిసరని ప్రజాప్రతినిధులు మాట్లాడుతుండటం గమనార్హం. 2014-19 టిడిపి ప్రభుత్వ హయంలోనూ మద్యం బెల్టుషాపులపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. అప్పట్లో ప్రతిపక్ష వైసిపి బెల్టు షాపులను ఆయుధంగా చేసుకుని ప్రచారం చేసింది. 2019 ఎన్నికల్లో టిడిపి ఓటమికి మద్యం బెల్టుషాపులు ముఖ్యకారణంగా చెప్పొచ్చు. మళ్లీ ఇప్పుడు సైతం అదే తరహాలో కూటమి ప్రభుత్వం బెల్టుషాపులను ప్రోత్సహిస్తుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

- మద్యం అమ్మకాలకు గేట్లు ఎత్తేశారు. ఒక అధికారిక దుకాణం పరిధిలో విచ్చలవిడిగా మద్యం బెల్టు షాపులు వెలిసిపోతున్నాయి. దీంతో రెండు జిల్లాల్లోనూ మద్యం ఏరులై పారే పరిస్థితి నెలకొంది. గత ప్రభుత్వ హయాంలో మద్యంతోపాటు నాటుసారా అమ్మకాలు విచ్చలవిడిగా సాగగా, కూటమి ప్రభుత్వంలో ఇంటింటికీ మద్యం అన్నట్లు పరిస్థితి తయారైందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ తీరుపై జనాల్లో తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి..

బెల్టు షాపులు నిర్వహిస్తే చర్యలు

ఎట్టి పరిస్థితుల్లోనూ బెల్టు షాపులు నిర్వహించడానికి అనుమతి లేదు. అలా నిర్వహించినవారు చట్టరీత్యా శిక్షార్హులు అవుతారు. ప్రభుత్వం మద్యం పాలసీ అమలుపై కఠినంగా వ్యవహరించాలని ఆదేశించింది. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కేసులు నమోదు చేస్తాం.

- పి శ్రీదేవి, ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్.

'ఉచిత గ్యాస్' బుకింగ్ ప్రారంభం

- ఒక్కో ఏజెన్సీలో 300కు పైగానే బుకింగ్
- 31 నుండి రాయితీ సిలిండర్ సరఫరా

ప్రజాశక్తి కర్నూలు కలెక్టరేట్

ఉచిత గ్యాస్ సిలిండర్ బుకింగ్స్ మంగళవారం నుండి ప్రారంభమైంది. ఒక్కో ఏజెన్సీలో దాదాపుగా 300కు పైగానే బుకింగ్స్ చేసినట్లు గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు వెల్లడించారు. ఈనెల 31వ తేదీ నుండి రాయితీ సిలిండర్‌ను గ్యాస్ లబ్ధిదారులకు సరఫరా చేయనున్నారు. ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల అమల్లో భాగంగా మహాలక్ష్మి పథకాన్ని అమలు చేసేందుకు చర్యలు తీసుకుంది. ఈ పథకం కింద మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లను అందజేయనుంది. ఈ పథకాన్ని నవంబర్ ఒకటో తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీకాకుళం జిల్లాలో ప్రారంభించనున్నారు. కర్నూలు జిల్లాలో మొత్తం 45 వంట గ్యాస్ ఏజెన్సీలు ఉన్నాయి. దాదాపుగా 6,74,385 మంది గ్యాస్ వినియోగదారులు ఉన్నారు. ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం కేవలం తెల్ల రేషన్ కార్డుదారులకే అమలు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు మొదటి రోజు పదివేలకు పైగానే బుకింగ్స్ జరిగినట్లు గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు వెల్లడించారు.

గ్యాస్ వినియోగదారుల బ్యాంక్ ఖాతాలకు జమ

ఈనెల 31వ తేదీ నుండి ఉచిత గ్యాస్ సిలిండర్ పథక కింద బుకింగ్ గ్యాస్ వినియోగదారులకు సిలిండర్ సరఫరా చేస్తారు. లబ్ధిదారులు మొదట గ్యాస్ ఏజెన్సీ కు రూ.840 లు నేరుగా గ్యాస్ వినియోగదారులకు సరఫరా చేసిన 48 గంటల్లోగా నగదు బదిలీ కింద బ్యాంకు ఖాతాకు ఉచిత గ్యాస్ సొమ్మును జమ చేస్తారు. ఇలా మూడు సిలిండర్లకు మాత్రమే ప్రభుత్వం ఆర్థిక సాయం చేస్తుంది. ఒక కుటుంబంలో సగటున రెండు నెలలకు ఒక గ్యాస్ సిలిండర్ వినియోగం చేస్తున్నారు. ఈ లెక్కన ఏడాదికి ఆరు సిలిండర్లలో మూడు సిలిండర్లకు లబ్ధిదారుడు డబ్బులు చెల్లించి తీసుకోవాల్సి ఉండగా మూడింటికి ప్రభుత్వం అందజేస్తుంది.

ఈకెవైసి చేసుకోవాల్సిందే

తెల్ల రేషన్ కార్డు ఆధార్ కార్డు కలిగిన గ్యాస్ వినియోగదారుడు తప్పనిసరిగా ఈ ఇకెవైసికి సంబంధిత గ్యాస్ ఏజెన్సీలో వెళ్లి చేసుకోవాల్సి ఉంటుంది. ఒకవేళ ఇకెవైసి చేయించుకోకపోతే ప్రభుత్వం ప్రతి ఏడాది రాయితీ కింద అందించే మూడు ఉచిత సిలిండర్లు పొందడానికి వీలు ఉండే అవకాశం లేదు.

ట్రాన్స్ జెండర్లకు ఆరోగ్యశ్రీ, ఆధార్ కార్డులు

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాషా

- కలెక్టర్ పి.రంజిత్ బాషా

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

ట్రాన్స్ జెండర్లకు ఆరోగ్యశ్రీతో పాటు ఆధార్ ఓటర్ కార్డులను అందజేస్తామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ట్రాన్స్ జెండర్లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్లలో నైపుణ్యత కలిగి ఉన్నవారికి సొంతంగా వ్యాపారం చేసుకునేందుకు ప్రోత్సహిస్తామన్నారు. టైలరింగ్, ఎలక్ట్రిసిటీ, సాఫ్ట్ స్కిల్స్ తదితర నైపుణ్య సంబంధిత అంశాల్లో శిక్షణను ఇప్పిస్తామన్నారు. జిల్లా ఎస్‌పి బిందుమాధవ్ మాట్లాడుతూ ట్రాన్స్‌జెండర్లను ఎవరైనా వేధించినా, దుర్భాషలాడి నా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి, డిఎంహెచ్‌ఒ డాక్టర్ భాస్కర్, విభిన్న ప్రతిభావంతుల సహాయ సంచాలకులు రయిస్ ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

100శాతం పంపిణీ పూర్తి కావాలి

నవంబర్ నెలలో ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ 100శాతం పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాష అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఎంపిడిఒ మున్సిపల్ కమిషనర్లతో ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. గత నెలలో వెనుకబడిన కౌతాళం, హోళగుంద, చిప్పగిరి, మద్దికేర మండలాలు ఆదోని, ఎమ్మిగనూరు మున్సిపాలిటీ ప్రాంతాలు త్వరగా పంపిణీ పూర్తి చేయాలన్నారు.

క్యూబాపై అమెరికా ఆంక్షలు ఎత్తివేయాలి

- సిఐటియు ఆధ్వర్యంలో క్యూబాకు సంఘీభావ కార్యక్రమం

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

క్యూబాపై అమెరికా విధించిన ఆంక్షలు ఎత్తివేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజిబాబు డిమాండ్ చేశారు. సిఐటియు ఆల్ ఇండియా కమిటీ పిలుపులో సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక గడియారం ఆసుపత్రి దగ్గర సంఘీభావ కార్యక్రమాన్ని చేపట్టారు. సిఐటియు ఓల్డ్ సిటీ అధ్యక్షులు అబ్దుల్ దేశాయ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అంజిబాబు ఆహార పదార్థాలు ఎగుమతులు చేయనీయకుండా, పసిపిల్లలు వాడే పాలపొడి లాంటి పదార్థాలను సైతం ఎగుమతి కానివ్వకుండా, మందులను ఎగుమతులు చేయనివ్వకుండా నిత్యవసర వస్తువులపైన ఆంక్షలు విధిస్తూ క్యూబాపై అమెరికా సామ్రాజ్యవాద పెత్తనాన్ని కొనసాగిస్తోందని విమర్శించారు. 1958లో ఫైడల్ కాస్ట్రో, చేగువేరా నాయకత్వంలో సోషలిస్టు వ్యవస్థను ఏర్పాటు చేసుకుందని, నాటి నుండి నేటి వరకు అమెరికా క్యూబా ప్రజలకు అనేక ఇబ్బందులను గురిచేసినప్పటికీ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా సోషలిస్టు వ్యవస్థను కాపాడుకుంటూ ముందుకు వెళుతున్నారని తెలిపారు. ఆహార పదార్థాలపైన ఆంక్షలు విధించిన సందర్భంలో ఆనాటి భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఉన్న హరికిషన్ సింగ్ సుర్జిత్ నాయకత్వంలో ఆహార పదార్థాలను, మందులను సేకరించి ప్రత్యేకంగా ఓడల ద్వారా తీసుకువెళ్లి క్యూబాకు సంఘీభావం ప్రకటించిన పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికైనా అమెరికా సామ్రాజ్యవాదం విడనాడి క్యూబా ప్రజలకు ఆహార పదార్థాలు అందజేయాలని కోరారు. సిఐటియు నగర నాయకులు రాజశేఖర్, రామకష్ణ, ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు రవి, మొహమూద్, హమాలి వర్కర్ యూనియన్ నాయకులు బాలు, షేక్షావలి పాల్గొన్నారు.

క్యూబాకు సంఘీభావంగా కార్యక్రమం చేపడుతున్న నాయకులు

జిజిహెచ్ సూపరింటెండెంట్‌గా డాక్టర్ వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి- కర్నూలు హాస్పిటల్

కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల రెగ్యులర్ సూపరింటెండెంట్‌గా ఆర్థోపెడిక్ ప్రొఫెసర్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. వైద్య ఆరోగ్యశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కెటి. కృష్ణబాబు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఎఫ్‌ఎసిగా ఉన్న డాక్టర్ సి.ప్రభాకర్ రెడ్డి కార్డియోథోరాసిక్ హెచ్‌ఒడిగా కొనసాగనున్నారు. కొత్త సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు గత 22 సంవత్సరాలుగా కర్నూలు జిజిహెచ్ ఆర్థోపెడిక్ విభాగంలో పని చేస్తున్నారు. ఆసుపత్రిలో మొట్టమొదటి కీళ్ల మార్పిడీ శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించి మంచి పేరు గడించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం కర్నూలు మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.చిట్టి నరసమ్మ, డాక్టర్ సి.ప్రభాకర్ రెడ్డితో పాటు పలువురు వైద్యులు, నర్సింగ్ స్టాఫ్, డాక్టర్ కె.వెంకటేశ్వర్లును కలిసి పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

సూపరింటెండెంట్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ప్రభాకర్‌రెడ్డి, చిట్టి నరసమ్మ

పదోన్నతి పొందిన ఎస్‌ఐలతో కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్

పదోన్నతులతోనే గుర్తింపు : డిఐజి

11 మంది ఎఎస్‌ఐలకు ఎస్‌ఐలుగా పదోన్నతులు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

రాయలసీమ రేంజ్‌లోని అనంతపురం జిల్లాకు చెందిన నలుగురికి , సత్యసాయి జిల్లాకు చెందిన ఏడుగురు ఎఎస్‌లకు ఎస్‌ఐలుగా పదోన్నతులు వచ్చాయి. ఈ సంధర్భంగా మంగళవారం కర్నూలు రేంజ్ డిఐజి కార్యాలయంలో పదోన్నతులు పొందిన ఎస్‌ఐలు కర్నూలు రేంజ్ డిఐజిని మర్యాదపూర్వకంగా కలిశారు. పదోన్నతులు రావడం అభినందనీయమని , మిగిలిన సర్వీసును కూడా రిమార్కు లేకుండా పూర్తి చేయాలన్నారు. విధులలో మంచి ప్రతిభ కనబరచి మరిన్ని పదోన్నతులు పొందాలని ఎస్‌ఐలకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ సూచించారు. వారందరూ 1990 బ్యాచ్ కు చెందిన వారు. ఈ కార్యక్రమంలో డిఐజి మేనేజర్ విజయరాజు ఉన్నారు.

విద్యుత్ భవన్‌లో పతిజ్ఞ

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్ : కర్నూలు విద్యుత్ భవన్ లో విజిలెన్స్ అవేర్నెస్ వీక్ 2024 లో భాగంగా అధికారులు ,ఉద్యోగస్తులతో కర్నూలు జిల్లా పర్యవేక్షక ఇంజనీర్ మంగళవారం ఎం. ఉమాపతి ఆధ్వర్యంలో అందరూ ప్రతిజ్ఞ చేశారు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టెక్నికల్ పి. ఓబులేష్, కర్నూల్ టౌన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి. శేషాద్రి మరియు ఉద్యోగస్తులందరూ పాల్గొన్నారు.

పంటల బీమా తప్పనిసరి : ఎఒ

ప్రజాశక్తి-సి బెళగల్

పంటల బీమా తప్పనిసరిగా చేసుకోవాలని ఎఒ మల్లేష్ కుమార్ రైతులకు సూచించారు. మంగళవారం కంభదహాల్ లో పొలంపిలుస్తోంది కార్యక్రమం చేపట్టారు. ఇక్కడే ఎకరం చొప్పున వరికి రూ 630, శనగ కు రూ 420, జొన్న కు రూ 297, వేరుశనగ కు రూ 450, ఉల్లి కి రూ 1350, టమోటా కు రూ.1500 ఇలా చెల్లించుకోవాలని అన్నారు. డిసెంబర్ చివరి లోపు చెల్లిస్తే పూత వస్తే గాని, పంట చేతికొచ్చే వేళ గాని పంట నష్టం కలిగించినా ప్రభుత్వం నుండి పరిహారం అందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది అసిఫ్ బాషా, సునంద, కంభదహాల్ ఇంచార్జి శశిదేవి, శేఖర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

వీకర్ సెక్షన్ కాలనీలో తాగునీటి సమస్య పరిష్కరించాలి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

నగరంలోని వీకర్‌సెక్షన్ కాలనీలో తాగునీటి సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను పరిష్కరించి రోజు తాగునీరు వచ్చే విధంగా కృషి చేయాలని మాజీ కార్పొరేటర్ ఎన్. అలివేలు, కాలనీవాసులు కలిసి మంగళవారం ఎస్‌ఇ రాజశేఖర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. అలివేలు మాట్లాడుతూ ఎంఎ.గఫూర్ ఎమ్మెల్యేగా ఉన్న సందర్భంలో ఆ కాలనీ ప్రజలకు నీటి సమస్య లేకుండా చేయాలని ఉద్దేశంతో రెండు ఓహెచ్‌ఆర్ ట్యాంకులు నిర్మించారని, అయితే పాలకుల అధికారుల నిర్లక్ష్యంతో ఇప్పటికీ రోజు విడిచిన రోజు నీరు వస్తున్న పరిస్థితి ఉందన్నారు. మా కాలనీలో ఎక్కువ శాతం ప్రజలు కూలి పని చేసుకునే బతికే వారే ఉన్నారన్నారు. తాగునీరు రాత్రిపూట కాకుండా పగలు నీరు వదిలేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయం ముందు ఉన్న సుందరయ్య పార్కు పరిస్థితి చాలా దయనీయంగా ఉందని, వెంటనే పార్కును సుందరీకారణ చేసి ఆ ప్రాంత ప్రజలకు ఉపయోగపడే విధంగా తయారు చేయాలని కోరారు. అందుకు స్పందిస్తూ ఎస్‌ఇ రాజశేఖర్ మాట్లాడుతూ నీ ప్రాంతానికి వారం రోజు లోపల తాగునీరు అందించే బాధ్యత తీసుకుంటామన్నారు. తప్పకుండా మీ సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సుందరయ్యపార్కును కూడాఅభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎస్‌ఇని కలిసిన వారిలో సోమిశెట్టి ఎస్టేట్ అసోసియేషన్ సభ్యులు కెఎస్ పద్మ, కోటేశ్వరరావు, షేక్షావలి, సరిత, శివాని, నాగేశ్వరి, లక్ష్మి, నేతాజీ హౌసింగ్ కాలనీ వాసులు భాగ్యమ్మ, శాంతి, మంజుల, బీబీ ,ఐద్వా జిల్లా నాయకులు పిఎస్. సుజాత తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఇ రాజశేఖర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఐదా జిల్లా కార్యదర్శిఎన్.అలివేలు, పద్మ, తదితరులు

పత్తికొండ హాస్పిటల్‌లో తగ్గిన కాన్పులు

-గర్భిణిలకు తప్పని తిప్పలు

-పెచ్చుల సాకుతో ఆపరేషన్ థియేటర్ బంద్

ప్రజాశక్తి-పత్తికొండ

ఓ స్త్రీ తల్లి కాబోతుందని ఎంతో సంతోషపడుతుంది. గర్భిణి స్త్రీ మొదటి నెల నుండి తొమ్మిది నెలల వరకు ఎంతో ఓర్పుతో బిడ్డను మోస్తుంది. గర్భిణి స్త్రీలు కాన్పుల కోసం తప్పని తిప్పలు ఎదుర్కొంటున్న సంఘటలు పత్తికొండ ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో కనబ డుతున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రధానమంత్రి మంత్రిత్వ సురక్షత మాతృత్వ అభియాన్ కార్యక్రమం ద్వారా ప్రతినెల 9వ తేదీ స్కానింగ్ నిర్వహిస్తుంది. మూడెంకల సంఖ్యలో స్కానింగ్ నిర్వహిస్తే రెండంకెల సంఖ్యలో కాన్పులు జరుగుతున్నాయి. గర్భిణీ స్త్రీలు సాధారణ కాన్పులు మాత్రమే ఆసుపత్రులు జరగడంతో సిజరిన్ కాన్పులు కోసం గర్భిణీలు స్త్రీలు ప్రయాస ఖర్చులతో ప్రయివేట్ ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. ప్రైవేట్ ఆస్పత్రి యాజమాన్యాలు గర్భిణీని ఆసరాగా చేసుకొని భయభ్రాంతులకు గురి చేస్తూ రూ వేలకు వేలు వసూలు చేస్తున్నారు.

వసతులు ఉన్నాసేవలు సున్న...

ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో కనీస మౌలిక వసతులు ఉన్నా రోగులకు, గర్భిణీ మహిళలకు చికిత్స అందించడంలో డాక్టర్ల సేవలు అందని దాక్షగా మారింది. పత్తికొండ మండలంలోని 17 పంచాయతీలు ఉన్నాయి. సుమారుగా 40,000 మంది జనాభా ఉంది. పత్తికొండ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తుగ్గలి, మద్దికేర ,దేవనకొండ, సుదూర ప్రాంతాల నుండి వైద్య చికిత్స కోసం రోగులు వస్తూ ఉంటారు. సుమారు ప్రతిరోజు 800-1000 ఓపి నమోదవుతుంది. రోగులకు సరైన చికిత్స అందించడం లేదని డాక్టర్లపై అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రోడ్డు ప్రమాదం, పిచికారి మందు తాగిన రోగులను తూతూ మంత్రంగా చికిత్స అందించి కర్నూలుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్నారు.

గర్భిణీ మహిళల పరిస్థితి వర్ణాతితం..

ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో గర్భిణీ మహిళలకు సాధారణ కాన్పులు చేస్తున్నారు. సిజరిన్ కాన్పులు చేయకపోవడంతో గర్భిణి పరిస్థితి వర్ణానాతీతం. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ లేకపోవడంతో మహిళలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్న, మధ్య తరగతి కుటుంబాల గర్భిణి మహిళలు ప్రవేట్ ఆస్పత్రిలను సంప్రదిస్తున్నారు. గర్భిణీని ఆసరా చేసుకొని వేలు

పెచ్చుల సాకుతో థియేటర్ బంద్...

కోట్లాది రూపాయలు విలువచేసే మిషన్ ఉన్నా పెచ్చుల సాకుతో ఆపరేషన్ థియేటర్ బంద్ చేశారు. సిజరిన్ కాన్పులు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు జరగకపోవడంతో గర్భిణీ మహిళలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఆపరేషన్ థియేటర్లో హెచ్చులు ఊడడంతో ఆపరేషన్ చేయడం లేదని వైద్యాధికారులు చెబుతున్నారు.

డబ్బు చెల్లిస్తేనే రోగం నయం...

డాక్టర్లు రోగులకు తూతూ మంత్రంగా చికిత్స అందించి ప్రైవేట్ ఆసుపత్రికి రెఫర్ చేస్తున్నారు. పలానా ఆసుపత్రికి వెళ్ళండి అంటూ చీటీలు కూడా ఇస్తున్నారు. డబ్బు చెల్లించి రోగం నయం చేసుకోండి అన్న విధంగా డాక్టర్లు తీరు పత్తికొండలో వినిపిస్తుంది.

జిల్లా వైద్య అధికారులకు సమాచారం ఇచ్చాం

సూపరిండెంటెండ్ డాక్టర్ కల్పన

గర్భిణీ స్త్రీలకు కుటుంబ నియంత్రణ , సిజరిన్ కాన్పులను ఎనిమిది నెలల నుండి ఆపరేషన్‌లు చేయడం లేదు. ఆపరేషన్ థియేటర్‌కు హెచ్చులు ఊడడంతో నిలిపివేసి నట్లు తెలిపారు. పలుమార్లు జిల్లా వైద్యాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. భవనాన్ని మరమ్మతులు చేయకుండాకాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.

క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేస్తున్న డాక్టర్ శంకర శర్మ

పతకాలతో తిరిగి రండి

క్రీడాకారులకు డాక్టర్ శంకర శర్మ సూచన

ప్రజాశక్తి - కర్నూలు జిల్లాపరిషత్

గుంటూరులో జరిగే పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రదర్శన ఇచ్చి విజేతలై పతకాలతో తిరిగి రావాలని డాక్టర్ శంకర శర్మ అన్నారు. కర్నూలు మున్సిపల్ హైస్కూలులో సిలంబం అసోసియేషన్ ఆధ్వర్యంలో సౌత్ ఇండియన్ సిలంబం పోటీలకు ఎంపికైన విద్యార్థులకు ఆయన దుస్తులు పంపిణీ చేసి ఆశీర్వదించారు. సిం0ంంలబం కోచ్ రాఘవేంద్ర మాట్లాడుతూ వచ్చే నెల 10న గుంటూరులో జరిగే పోటీలలో కర్నూలు నుంచి 10 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారని చెప్పారు.

మాట్లాడుతున్న ఎంపి బస్తిపాటి నాగరాజు

ఫ్యాషన్ డిజైన్‌తో ఉజ్వల భవిష్యత్తు

ఒకేషనల్ లో ఫ్యాషన్ డిజైనింగ్ ఎగ్జిబిషన్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు బి క్యాంప్ ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాలలో కమర్షియల్ గార్మెంట్ టెక్నాలజీ కోర్సుకు సంబంధించి విద్యార్థులు మంగళవారం ఫ్యాషన్ డిజైనింగ్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ ఎగ్జిబిషన్ను కర్నూలు ఎంపీ బస్తి పాటి నాగరాజు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఫ్యాషన్ డిజైనింగ్ సంబంధించిన కోర్సుల్లో విద్యార్థులు చదివితే ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. ఈ కోర్సుల్లో చదివిన విద్యార్థులకు అనేక ఉపాధి అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.నాగస్వామి నాయక్ అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వృత్తి విద్య అధికారి పరమేశ్వర్ రెడ్డి, ఆర్ఐఒ ఎస్‌వీఎస్.గురువయ్య శెట్టి, లెక్చరర్స్ జబీన్ అక్తర్, గిరిజారాణి, రామకృష్ణ, విజయశేఖర్, మల్లికార్జున, సోమేష్, సుజాత, లక్ష్మి, పార్థసారథి పటేల్ , ఉల్గోజి రావు, చిన్న మల్లేశ్వరుడు , విద్యార్థులు పాల్గొన్నారు.

చెరువు సమస్యను పరిష్కరించాలి

- రెవెన్యూ సదస్సులో సిపిఎం నిరసన

నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

మండలంలోని పాండవ గల్లు గ్రామంలో పెద్ద చెరువు సమస్యను పరిష్కరించాలని సిపిఎం నాయకులు కోరారు. గ్రామంలో అర్హులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని తెలిపారు. మంగళవారం రెవెన్యూ సదస్సులో భాగంగా గ్రామానికి వచ్చిన డిప్యూటీ తహశీల్దార్ పెద్దయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ పెద్దయ్య మాట్లాడారు. కోర్టులో పెండింగ్‌లో ఉన్న పెద్ద చెరువు సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని హామీఇచ్చారు. అలాగే ఇళ్ల స్థలాల కోసం ఇక్కడ ఎవరైనా రైతులు భూమి అమ్మడానికి సిద్ధపడితే వారికి కూడా తగిన పరిహారం అందించి ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తామని తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.వెంకటేశులు, మండల కార్యదర్శి కె.లింగన్న, సర్పంచి కె.ఉమాదేవి, మండల నాయకులు జె.రామాంజనేయులు, గ్రామ శాఖ కార్యదర్శి కె.గోవిందు, హనుమంతు రెడ్డి, రమేష్, గోవిందు రెడ్డి, తాయప్ప, కె.నర్సిరెడ్డి, కృష్ణ, చిన్నన్న పాల్గొన్నారు.

అనుమానిత ఇళ్లలో పోలీసుల సోదాలు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు

కర్ణాటక, తెలంగాణ మద్యం, గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలు చేపట్టే అనుమానిత ఇళ్లలో పోలీసులు సోదాలు నిర్వహించారు. మంగళవారం ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాల మేరకు పట్టణంలోని శక్తి నగర్ కాలనీలో డీఎస్పీ ఉపేంద్ర బాబు ఆధ్వర్యంలో పట్టణ సిఐ సుదర్శన్ రెడ్డితో పాటు ముగ్గురు సిఐలు, నలుగురు ఎస్‌ఐలు, 38 మంది సిబ్బంది సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ అనుమానిత ఇళ్లలో సోదాలు నిర్వహించారు. అలాగే కాలనీ వాసులను విచారించారు. కాలనీలో ఉన్న రౌడీ షీటర్ల కదలికలను, వారి నడవడికను, వారు ప్రస్తుతం చేస్తున్న పనుల వివరాల గురించి వాకబు చేశారు. డీఎస్పీ మాట్లాడుతూ... అక్రమ, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడరాదని హెచ్చరించారు. పిల్లలను ఉన్నత చదువులు చదివించుకోవాలన్నారు. వ్యసనాలకు లోను కాకుండా మంచి భవిష్యత్తు కోసం సన్మార్గంలో నడవాలని సూచించారు. కాలనీలో శాంతిభద్రతల సమస్య తలెత్తితే పోలీసుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

డిఎల్‌పిఒను కలిసిన కార్యదర్శులు

ప్రజాశక్తి - చిప్పగిరి

డిఎల్‌పిఒ భద్రప్పను సన్మానిస్తున్న పంచాయతీ కార్యదర్శులు

పత్తికొండ నూతన డిఎల్‌పిఒ భద్రప్పను మంగళవారం ఆయన ఛాంబర్‌లో ఇన్‌ఛార్జీ ఇఒఆర్‌డిఒ బాలన్న ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు మర్యాదపూర్వకంగా కలిశారు. పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం డిఎల్‌పిఒ భద్రప్ప మాట్లాడారు. విధుల్లో పారదర్శంగా ఉండి ప్రభుత్వం ఏ ఆదేశాలిచ్చినా వాటిని సక్రమంగా నిర్వర్తించాలని తెలిపారు. గ్రామాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులతో సఖ్యతగా ఉండి పనులను పరిష్కరించుకోవాలన్నారు. ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. పంచాయతీ కార్యదర్శులు సిసింద్రీ, నరేంద్ర, జయరాం నాయక్, సురేంద్ర, సుధీర్, నరసింహులు, రామాంజనేయులు, ప్రమీల, ప్రియ పాల్గొన్నారు.

ఆలూరు ఎఇఒగా శివప్రసాద్

ప్రజాశక్తి - ఆలూరు

ఆలూరు రైతు భరోసా కేంద్రం-2లో వివిఎగా పనిచేస్తున్న బి.నగరడోన శివప్రసాద్‌కు ప్రభుత్వం ఎఇఒగా ఉద్యోగోన్నతి కల్పించింది. ఆలూరు మండల ఎఇఒగా శివ ప్రసాద్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఉద్యోగోన్నతి పొందిన శివప్రసాద్‌ను మంగళవారం సచివాలయ ఉద్యోగులు పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై రైతులకు వివరిస్తామని చెప్పారు. క్షేత్రస్థాయిలో రైతులకు అందుబాటులో ఉండి సలహాలు, సూచనలు ఇస్తామని తెలిపారు.

శివప్రసాద్‌ను సన్మానిస్తున్న ఉద్యోగులు

జూనియర్ కళాశాలల్లో

మధ్యాహ్న భోజనం అమలు చేయాలి

- ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు రంగప్ప

ప్రజాశక్తి - ఆస్పరి

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు రంగప్ప డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు విద్యార్థులతో కలిసి ర్యాలీగా వచ్చి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యారంగ సమస్యలు పరిష్కరిస్తామని టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు యువగళంలో నారా లోకేష్ హామీ ఇచ్చారని తెలిపారు. అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడుస్తున్నా విద్యారంగంలో ఉన్న సమస్యలు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. క్రీడా మైదానం ఏర్పాటు చేయాలని, తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికీ రూ.15 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉన్నత విద్యను దూరం చేసే జిఒ 77ను రద్దు చేసి పిజి చదివే విద్యార్థులందరికీ ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తింపజేయాలని కోరారు. సమస్యలు పరిష్కారం చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు రవి, వినోద్, మండల అధ్యక్షులు మహేంద్ర, తరుణ, మహేష్, మధు పాల్గొన్నారు. **దేవనకొండ** జూనియర్ కళాశాల నుంచి తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా, మండల కార్యదర్శి రవితేజ మాట్లాడారు. దేవనకొండలో మోడల్ స్కూల్ ఏర్పాటు చేయాలని, హాస్టల్‌ను పునరుద్ధరించాలని కోరారు. ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు భాస్కర్, ప్రకాష్, జయసూర్య, విద్యార్థులు పాల్గొన్నారు. **కౌతాళంలో** సంక్షేమ హాస్టల్ ఏర్పాటు చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడారు. సంక్షేమ హాస్టల్ లేకపోవడం వల్ల అనేక మంది విద్యార్థులు చదువులను మధ్యలోనే ఆపేసి విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ హాస్టల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నవంబర్ 6న 'చలో కలెక్టరేట్' నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు రవితేజ, శశిధర్, అమ్రేష్, నాగరాజు, మహేష్ పాల్గొన్నారు.

దేవనకొండలో ఆందోళన చేస్తున్న నాయకులు

కౌతాళంలో ఆందోళన చేస్తున్న నాయకులు

ఆస్పరిలో నిరసన తెలుపుతున్న నాయకులు, విద్యార్థులు

భూసమస్యలు పరిష్కరించుకోండి

- సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

ప్రజాశక్తి - మంత్రాలయం

భూసంబంధిత సమస్యలను పరిష్కరించుకోవాలని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ కోరారు. మంగళవారం మండలంలోని రచ్చుమర్రి గ్రామంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో తహశీల్దార్ ఎస్.రవి అధ్యక్షతన జరిగిన గ్రామ సభకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వంలో చేపట్టిన భూముల రీ సర్వే ద్వారా అన్యాయం జరిగిందని అనుకున్న రైతులు రీ సర్వే కోసం దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. రైతుల మధ్య భూముల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వం రీ సర్వే చేపట్టినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డివిజన్ సర్వేయర్ శ్రీనివాసరాజు, మండల సర్వేయర్ అశోక్, ఆర్‌ఐ ఆదాం, విఆర్‌ఒ నరసప్ప పాల్గొన్నారు.

బియ్యం పంపిణీలో పొరపాట్లను అధిగమించాలి

నందవరం : లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేసే ప్రక్రియలో పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ రెవెన్యూ అధికారులకు సూచించారు. మంగళవారం ముగతి గ్రామ సమీపంలో గల పౌరసరఫరాల గోడౌన్‌ను ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ తనిఖీ చేశారు. గోడౌన్‌లో ఉన్న రేషన్ నిల్వ, రికార్డులు, భద్రత తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తహశీల్దార్ శేషఫణి, పౌర సరఫరాల శాఖ ఉప తహశీల్దార్ మహేష్ పాల్గొన్నారు.

నందవరంలో గోడౌన్‌ను తనిఖీ చేస్తున్న సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

నిబంధనలు పాటించాలి : ఎస్ఐ

ప్రజాశక్తి - చిప్పగిరి

బాణసంచా దుకాణదారులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని ఎస్ఐ సతీష్ కుమార్ సూచించారు. మంగళవారం పోలీసు స్టేషన్‌లో ఆయన మాట్లాడారు. మండలంలో ఉన్న 16 గ్రామాల్లోనూ అనుమతి లేనివారు బాణ సంచాను అమ్మకూడదన్నారు. అనుమతి ఉన్న వారు కూడా ఐఎస్ఐ ప్రమాణాలు ఉన్న బాణసంచా మాత్రమే విక్రయించాలన్నారు. బాణసంచా తీసుకెళ్లే దుకాణదారులు రవాణా చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. షాపుల్లో బాణసంచా ఎక్కువగా నిల్వ లేకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అనుమతి ఉన్న వారు మాత్రమే గ్రామాల చివరన ఒక టెంట్ మాదిరి వేసుకుని విక్రయించాలన్నారు. బాణసంచాను కాల్చేటప్పుడు చిన్నపిల్లలు చాలా జాగ్రత్తగా ఉండేలా పెద్దలు చూసుకోవాలన్నారు. పోలీసు భాస్కర్ పాల్గొన్నారు.

వికలాంగుల అభ్యున్నతికి కృషి

- సెక్రెడ్ సంస్థ ఫౌండర్, డైరెక్టర్ తిప్పన

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

మాట్లాడుతున్న తిప్పన

వికలాంగుల అభ్యున్నతికి సెక్రెడ్ సంస్థ కృషి చేస్తోందని సంస్థ ఫౌండర్, డైరెక్టర్ తిప్పన్న తెలిపారు. మంగళవారం పట్టణంలో నాన్ గెజిటెడ్ విశ్రాంతి భవనంలో సెక్రెడ్ సంస్థ ఫౌండర్, డైరెక్టర్ తిప్పన ఆధ్వర్యంలో ఏరియా వాలంటీరు బి.రామాంజనేయులు అధ్యక్షతన 7 మండలాల వికలాంగుల సంఘాల నాయకుల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా సిఆర్‌పిఎస్‌ఎఫ్ జిల్లా కన్వీనర్ లింగన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా తిప్పన మాట్లాడారు. సెక్రెడ్ సంస్థ 1994 సంవత్సరంలో ఆవిర్భవించినట్లు తెలిపారు. సెక్రెడ్ సంస్థ కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతంలో వికలాంగుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తోందని చెప్పారు. హోళగుంద, కౌతాళం, కోసిగి, ఎమ్మిగనూరు, మంత్రాలయం, డోన్, ప్యాపిలి, పత్తికొండ మండలాల్లో వికలాంగుల అవసరాలను, వారి సమస్యలను తీర్చడానికి, వనరులను సమకూర్చడానికి ముందుకెళ్తున్నట్లు తెలిపారు. వికలాంగుల సంఘాల నాయకులు రంగేష్, పెద్దయ్య, హనుమంతు, వీరాంజనేయులు, మారుతి ప్రసాద్, శ్రీనివాసులు, నాగరాజు, గుంటెప్ప పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు బదినేహాల్ విద్యార్థిని

ప్రజాశక్తి - కౌతాళం

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు మండలంలోని బదినేహాల్ విద్యార్థిని ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరినాథ రావు, వ్యాయామ ఉపాధ్యాయులు నరసింహ రాజు తెలిపారు. మంగళవారం వారు మాట్లాడారు. కర్నూలు జిల్లా స్పోర్ట్స్ అథారిటీలో ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి ఖోఖో ఎంపిక పోటీల్లో అండర్-14 బాలికల విభాగంలో బదినేహాల్ జిల్లా పరిషత్ కన్నడ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న రజియా ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయినట్లు తెలిపారు. నవంబర్ 7 నుంచి 9 వరకు పల్నాడు జిల్లా కారంపూడిలో జరిగే రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికయినట్లు చెప్పారు. వ్యాయామ ఉపాధ్యాయుడు నరసింహ రాజును, విద్యార్థిని రజియాను పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరినాథరావు, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

సస్యరక్షణతో అధిక దిగుబడులు

- ఎఒ సురేష్‌బాబు

ప్రజాశక్తి- దేవనకొండ

మిరప పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టినప్పుడే అధిక దిగుబడి పొందవచ్చని ఎఒ సురేష్ బాబు తెలిపారు. మంగళవారం మండలంలోని కోటకొండ గ్రామంలో 'పొలం పిలుస్తోంది' నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మిరప పంటలో పురుగు ఉధృతిని తగ్గించడానికి పసుపు, నీలం, తెలుపు జిగురు అట్టలు అతికించాలని తెలిపారు. దీని ద్వారా తెల్లదోమ, పచ్చ దోమ, వైరస్ తెగుళ్లను సగ భాగం తగ్గించుకోవచ్చని సూచించారు. అలాగే లింగాకర్షక బుట్టలు పెట్టుకోవాలని తెలిపారు. ఎఇఒలు అబ్దుల్ సలాం, మల్లికార్జున, విఎఎ భీమన్న, లింగేశ్వరయ్య, గ్రామ రైతులు చిట్యాల రామాంజిని, ఎర్రబాటి, కౌలుట్ల, రంగన్న, రంగస్వామి, రమేష్, మధు, రాజు, హరి పాల్గొన్నారు. **గోనెగండ్ల** మండలంలోని పెద్దనేలటూరు గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 'పొలం పిలుస్తోంది' నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడిఎ మహ్మద్ ఖాద్రీ, ఎఒ హేమలత మాట్లాడారు. పంటల బీమా, మినుముల మినీకిట్స్ గురించి, సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు, పాడి పంటల మాస పత్రిక గురించి వివరించారు. రబీ పంటల బీమా కోసం రైతులు ఎకరాకు కట్టాల్సిన మొత్తం శనగ రూ.230, వేరుశనగ రూ.290, మిరప రూ.525, మొక్కజొన్న రూ.297 ప్రకారం చెల్లించాలని తెలిపారు. నాయకులు శ్రీనివాసులు, రాముడు, ఈరన్న గౌడ్ పాల్గొన్నారు.

గోనెగండ్లలో రైతులతో మాట్లాడుతున్న అధికారులు

మహారాజశ్రీ కర్నూలు అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో
EP.No.46/2024 in O.S.No.64/2016

ఎస్.తిమ్మారెడ్డి. ...డి.హెచ్.ఆర్

V/s

బి.రంగయ్య. ...జె.డి.ఆర్

వేలంప్రకటన

పై నంబరు ఇ.పి.లో డి.హెచ్.ఆర్ తనకు రావలసిన ఇ.పి. మొత్తం రాబట్టుకొనుటకు జె.డి.ఆర్ తాలుకు ఇ.పి.షెడ్యూల్ ఆస్థిని వేలమునకు తెచ్చినారు వేలం వాయిదా 27-11-2024 తేది ఉన్నది. సవాలుదారులు పై వేలం తేదీన పై కోర్టులో పగలు 10:30 గంలటకు హాజరై వేలములో పాల్గనవచ్చును.

షెడ్యూలు

కర్నూలు జిల్లా కోడుమూరు సబ్‌డివిజన్‌లో చేరిన చనుగొండ్ల గ్రామములోని ఆస్తి వివరం
1. S.No.696 య.1-15 సెంట్లు
తూ : బోయ రంగయ్య, బోయ వెంకటేశ్వర్లు భూమి
ప : బోయ శ్రీరాములు, బోయ రంగయ్య భూమి
ఉ : S.No.695 గవర్నమెంట్ భూమి
ద : S.No.697
డి.హెచ్.ఆర్ విలువ : 2,50,000/-
అమీనా విలువ : 12,00,000/-
సబ్ రిజిస్ట్రారు విలువ : 5,00,000/-

కోర్టు ఉత్తర్వు మేరకు

వాయిదా తేది : 27-11-2024

P.V.RAMANA REDDY,
B.Sc., B.Ed., B.L.,
Advocate, Kurnool.
Cell : 9440205141

మహారాజ శ్రీ కర్నూలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఓ.యస్.నెం.66/2019

సి.సాయిబాబ. ...వాది

-ఎదురి-

బి.ఎ.సలాం. ...ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్లు

బి.ఎ.సలాం తండ్రి బి.మస్తాన్‌సాహెబ్,
వయస్సు 69 సం.వ్యాపారం,
ఇంటి.నెం.45-18-3836, ఆశోక్‌నగర్,
కర్నూలు సిటి.

పై నెంబరు దావాలో వాది, వై.దామోదర్ అనే అతని దగ్గర నుండి కల్లూరు గ్రామంలోని సర్వే నెం.138,139లో శ్రీనిధికాలనీ,వాసవినగర్,కల్లూరులోని 128 నెంబరు గల ప్లాటును కొనుగోలు చేయటం జరిగింది అప్పటి నుండి ప్లాటు వాది అనుభవంలో వుంది. ప్రతివాది మరియు అతని మనుష్యులు దావాలోని షెడ్యూలు ప్లాటును అక్రమంగా అక్రమించుకోకుండా అడ్ ఇంటరీమ్ ఇంజంక్షన్ ఇవ్వమని, వాది పై కోర్టులో ప్రతివాది అయిన మీపైన దావా దాఖలు చేశారు. ఇందులో ప్రతివాది అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 14-11-2024 తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అడ్వకేటు ద్వారా కాని హాజరై మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 14-11-2024

యం.ఆర్.క్రిష్ణ
యస్.పాపన్న
వాది పరం అడ్వకేట్లు,
కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు నాల్గవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.ఎ.నెం.142/2023 ఇన్ ఓ.యస్.నెం.270/2023

శ్రీమతి.యస్.నాగేశ్వరమ్మ మరియు మరొకరు.
...అర్జీదారులు

-వర్సెస్-

యస్.షబ్బీర్ మరియు ఇద్దరు. ...రెస్పాండెంట్లు

2,3 రెస్పాండెంట్లకు నోటీసులు

2). మండ్ల.హనుమంతమ్మ భర్త లేటు యం.గిడ్డయ్య,
ఇంటి.నెం.51-966-డి2,శీతారాంనగర్, కర్నూలు.
3). కొవ్వూరి.సీతారామయ్య తండ్రి కె.మల్లయ్య,
ఇంటి.నెం.51-1026-ఎ,యస్.బి.ఐ.కాలనీ,కర్నూలు.

పై నెంబరు దావాలో అర్జీదారులు /వాదులు, రెస్పాండెంట్లు/ప్రతివాదులు అయిన మీపైన దావాలో తెలిపిన దావా షెడ్యూలు ఆస్తిపై అడ్వకేటు కమీషనర్‌ను నియమించమని కోరుతూ అర్జీదాఖలు చేసినారు. ఇందులో 2,3 రెస్పాండెంట్లు/ప్రతివాదులు అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 13-11-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అడ్వకేటు ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు అర్జీ మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

Schedule: Vacant House plot bearing plot No.110 C in survey No.138 admeasuring 120 Sq Yards or 1080 Sq Feets, Plotted under L.P.No.431/85,Situated at Indraprastha Nagar, Kallur Village & Mandal,Kurnool Dist.A.P.
Measuring.:
East - West : 18 feets.
North - South: 60 Feets
Bounded on :
East : Plot No.110B.
West : plot No.109 C
North : Plot No.111A and
South : 60 Feet Road.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా : 13-11-2024

యం.డి.వి.జోగయ్యశర్మ
అర్జీదారు పరం అడ్వకేటు, కర్నూలు.

కారును ఢీకొన్న లారీ

- వ్యక్తి మృతి

ప్రజాశక్తి - గోనెగండ్ల

హేమాద్రి (ఫైల్)

మండలంలోని ఎస్.లింగం దిన్నె వద్ద లారీ కారును ఢీకొన్న సంఘటనలో వ్యక్తి మృతి చెందారు. గోనెగండ్ల సిఐ గంగాధర్ వివరాల మేరకు... కుమార్తెకు స్టాఫ్ సెలక్షన్ కమిషన్ పరీక్ష కోసం అంతపురం జిల్లా వజ్రకరూరు మండలం కొనకండ్ల గ్రామానికి చెందిన కుమ్మరి హేమాద్రి, అతని భార్య కుమ్మరి జయలక్ష్మి, తమ కుమారుడు కర్నూలు వచ్చారు. పరీక్షకు హాజరై తిరిగి వెళ్తుండగా దేవనకొండ నుంచి కోడుమూరు హైవేపై ఎస్.లింగందిన్నె సమీపంలోని భారత్ పెట్రోల్ బంక్ వద్ద లారీ కారును ఢీకొట్టింది. తెలంగాణ రాష్ట్రం నల్గొండ జిల్లా నాంపల్లి మండలం రామదాసు తండాకు చెందిన మెగావత్ శ్రీను రోడ్డుపై ఎలాంటి సూచనలు లేకుండా రివర్స్‌లో లారీతో వచ్చి కారును ఢీకొట్టారు. కుమ్మరి హేమాద్రికి గాయాలయ్యాయి. అతని కుమార్తె, కారు డ్రైవర్‌కు కూడా గాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ కోలుకోలేక కుమ్మరి హేమాద్రి (38) మృతి చెందారు. మృతుని భార్య కుమ్మరి జయలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

హామీలను నెరవేరుస్తున్న బాబు

- టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు

ప్రజాశక్తి - ఆదోని

పార్టీలో ఆహ్వానిస్తున్న ఉమాపతి నాయుడు

ఎన్నికల హామీలను నెరవేరుస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజల మన్ననలు పొందుతున్నారని టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు తెలిపారు. మంగళవారం ఆదోని మండలం బైచిగేరి గ్రామానికి చెందిన పలువురు వైసిపి నాయకులు టిడిపిలో చేరారు. ఉమాపతి నాయుడు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మాజీ సర్పంచి ధనా సింగ్ నేతృత్వంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉమాపతి నాయుడు మాట్లాడారు. గత ముఖ్యమంత్రి జగన్ అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని విమర్శించారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. చంద్రబాబుకు రాష్ట్ర ప్రజలు అండగా ఉండాలని కోరారు. బోయ రాముడు, తిమ్మన్న, వెంకటేష్, లక్ష్మన్న, పౌలు టిడిపిలో చేరారు. అనంతరం పార్టీ సభ్యత్వ నమోదు చేపట్టారు.

చివరి ఆయకట్టుకు నీరందించాలి

- ఎల్‌ఎల్‌సిపై నీటిపారుదల శాఖ ఎస్‌ఇ పర్యటన

ప్రజాశక్తి - గోనెగండ్ల

ఎస్కేప్ ఛానెల్‌ను పరిశీలిస్తున్న ఎస్‌ఇ

ఆయకట్టు చివరి భూములకు కూడా నీరు అందేలా నీటిని జాగ్రత్తగా విడుదల చేయాలని జిల్లా నీటిపారుదల శాఖ ఎస్‌ఇ బాలచంద్రారెడ్డి సిబ్బందికి సూచించారు. మంగళవారం ఎల్‌ఎల్‌సిపై ఆయన పర్యటించారు. గోనెగండ్ల పరిధిలోని ఎస్కేప్ ఛానెల్, టైల్ డ్యామ్‌తోపాటు డిపి - 86 పొనకలదిన్నె, కెబిసి తూముల వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. కాలువ గట్లు దెబ్బతిని సరిగా లేనిచోట వేసవిలో మరమ్మతులు చేసేందుకు వీలుగా ప్రతిపాదనలను సిద్ధం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈఈ శైలేశ్వర్, ఎమ్మిగనూరు సబ్ డివిజన్ డిఇ విద్యాసాగర్, జిడిపి డిఇ విజయ్ కుమార్, గోనెగండ్ల ఎల్‌ఎల్‌సి ఎఇ ఉదయ భాస్కర్ పాల్గొన్నారు.

జాతీయ క్రీడలకు మంత్రాలయం విద్యార్థిని

- అభినందించిన ఉపాధ్యాయులు

ప్రజాశక్తి - మంత్రాలయం

క్రీడల్లో జాతీయ స్థాయికి చేరుకున్న విద్యార్థిని షేక్ ముస్కాన్‌ను మంగళవారం ఉపాధ్యాయులు అభినందించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 9వ తరగతి విద్యార్థి షేక్ ముస్కాన్‌పై ప్రధానోపాధ్యాయులు హంపయ్య, ఉపాధ్యాయులు ప్రశంసల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు హంపయ్య మాట్లాడుతూ... జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14 ఫుట్‌బాల్ పోటీలకు షేక్ ముస్కాన్ ఎంపికయ్యారని తెలిపారు. నవంబర్‌లో జమ్మూ కాశ్మీర్ రాజధాని శ్రీనగర్‌లో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారని చెప్పారు. శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు బసవరాజు, నరసింహరాజును అభినందించారు. ఉపాధ్యాయులు విఠోబరావు, చంద్రశేఖర్, రామన్న, నాగభూషణం, ఉమామహేశ్వరి, పుష్పలత, రాజశేఖర్, సత్యనారాయణ, శివశంకర్, ప్రసన్నా కుమారి, అమీన్, వీరేష్ రావు, సంధ్యారాణి, శ్రీనివాసులు, ఈరన్న పాల్గొన్నారు.

'ఉచిత గ్యాస్'ను ఉపయోగించుకోండి

- ప్రముఖ ప్రజా ప్రతినిధులు

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రభుత్వం ప్రకటించిన ఉచిత గ్యాస్ బుకింగ్‌ను ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, టిడిపి ఇన్‌ఛార్జి ఎన్.రాఘవేంద్ర రెడ్డి కోరారు. మంగళవారం మండలంలోని ఎమ్మెల్యే స్వగ్రామమైన రాంపురంలో, టిడిపి ఇన్‌ఛార్జీ రాఘవేంద్రరెడ్డి మండలంలోని మాధవరం గ్రామంలోని ఆయన స్వగృహంలో వేర్వేరుగా మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దీపావళి కానుకగా ప్రవేశపెట్టిన ఉచిత గ్యాస్ పథకం (దీపం పథకం) కింద మొదటి విడత బుకింగ్ మంగళవారం నుంచి ప్రారంభమైందని తెలిపారు. గ్యాస్ సిలిండర్ అయిపోయిన వారు బుక్ చేసుకోవచ్చని చెప్పారు. గ్యాస్ ఆఫీస్‌లో కానీ, సిలిండర్లు బండి వచ్చినప్పుడు కానీ డబ్బులు ఇచ్చి, సిలిండర్ తీసుకోవాలని తెలిపారు. 48 గంటల తర్వాత తిరిగి అకౌంట్‌లోకి డబ్బులు జమ అవుతాయని చెప్పారు. బుకింగ్ కోసం ప్రత్యేకమైన నెంబర్ అంటూ ఏమీ లేదని, ఎప్పటి లాగే ఏ నెంబరుతో గ్యాస్ బుకింగ్ చేసుకుంటున్నామో అదే నెంబరుకు ఫోన్ చేస్తే బుకింగ్ నెంబర్ వస్తుందని సూచించారు. మొదటి విడత ఉచిత గ్యాస్ సిలిండర్‌ను మార్చి 31 వరకు ఎప్పుడైనా తీసుకోవచ్చన్నారు. ఏదైనా సమస్య ఎదురైతే టోల్ ఫ్రీ నెంబర్ 1967కి ఫోన్ చేయాలని తెలిపారు.

ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

టిడిపి ఇన్‌ఛార్జీ రాఘవేంద్రరెడ్డి

మహారాజ శ్రీ కర్నూలు నాల్గవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఓ.యస్.నెం.270/2023

శ్రీమతి.యస్.నాగేశ్వరమ్మ మరియు మరొకరు
...వాది

-వర్సెస్-

యస్.షబ్బీర్ మరియు ఇద్దరు. ...ప్రతివాది

2,3 ప్రతివాదులకు దావా సమన్లు

2). మండ్ల.హనుమంతమ్మ భర్త లేటు యం.గిడ్డయ్య,
ఇంటి.నెం.51-966-డి2,శీతారాంనగర్, కర్నూలు.
3). కొవ్వూరి.సీతారామయ్య తండ్రి కె.మల్లయ్య,
ఇంటి.నెం.51-1026-ఎ,యస్.బి.ఐ.కాలనీ,కర్నూలు.

పై నెంబరు దావాలో వాదులు, ప్రతివాదులు అయిన మీపైన దావాలో తెలిపిన దావా షెడ్యూలు ఆస్తిపై డిక్లరేషన్ కోరుతూ దావా దాఖలు చేసినారు. ఇందులో 2,3 ప్రతివాదులు అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 13-11-20243 తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అడ్వకేటు ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

Schedule: Vacant House plot bearing plot No.110 C in survey No.138 admeasuring 120 Sq Yards or 1080 Sq Feets, Plotted under L.P.No.431/85,Situated at Indraprastha Nagar, Kallur Village & Mandal,Kurnool Dist.A.P.
Measuring.:
East - West : 18 feets.
North - South: 60 Feets
Bounded on :
East : Plot No.110B.
West : plot No.109 C
North : Plot No.111A and
South : 60 Feet Road.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా : 13-11-2024

యం.డి.వి.జోగయ్యశర్మ
వాది పరం అడ్వకేట్లు,
కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు నాల్గవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.ఎ.నెం.140/2023 ఇన్ ఓ.యస్.నెం.270/2023

శ్రీమతి.యస్.నాగేశ్వరమ్మ మరియు మరొకరు.
...అర్జీదారులు

-వర్సెస్-

యస్.షబ్బీర్ మరియు ఇద్దరు. ...రెస్పాండెంట్లు

2,3 రెస్పాండెంట్లకు నోటీసులు

2). మండ్ల.హనుమంతమ్మ భర్త లేటు యం.గిడ్డయ్య,
ఇంటి.నెం.51-966-డి2,శీతారాంనగర్, కర్నూలు.
3). కొవ్వూరి.సీతారామయ్య తండ్రి కె.మల్లయ్య,
ఇంటి.నెం.51-1026-ఎ,యస్.బి.ఐ.కాలనీ,కర్నూలు.

పై నెంబరు దావాలో అర్జీదారులు/వాదులు, రెస్పాండెంట్లు/ప్రతివాదులు అయిన మీపైన దావాలో తెలిపిన దావా షెడ్యూలు ఆస్తిపై ఇంజంక్షన్ కోరుతూ అర్జీదాఖలు చేసినారు. ఇందులో 2,3 రెస్పాండెంట్లు/ప్రతివాదులు అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 13-11-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అడ్వకేటు ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు అర్జీ మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

Schedule: Vacant House plot bearing plot No.110 C in survey No.138 admeasuring 120 Sq Yards or 1080 Sq Feets, Plotted under L.P.No.431/85,Situated at Indraprastha Nagar, Kallur Village & Mandal,Kurnool Dist.A.P.
Measuring.:
East - West : 18 feets.
North - South: 60 Feets
Bounded on :
East : Plot No.110B.
West : plot No.109 C
North : Plot No.111A and
South : 60 Feet Road.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా : 13-11-2024

యం.డి.వి.జోగయ్యశర్మ
అర్జీదారు పరం అడ్వకేటు, కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు నాల్గవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.ఎ.నెం.141/2023 ఇన్ ఓ.యస్.నెం.270/2023

శ్రీమతి.యస్.నాగేశ్వరమ్మ మరియు మరొకరు
...అర్జీదారులు

-వర్సెస్-

యస్.షబ్బీర్ మరియు ఇద్దరు. ...రెస్పాండెంట్లు

2,3 రెస్పాండెంట్లకు నోటీసులు

2). మండ్ల.హనుమంతమ్మ భర్త లేటు యం.గిడ్డయ్య,
ఇంటి.నెం.51-966-డి2,శీతారాంనగర్, కర్నూలు.
3). కొవ్వూరి.సీతారామయ్య తండ్రి కె.మల్లయ్య,
ఇంటి.నెం.51-1026-ఎ,యస్.బి.ఐ.కాలనీ,కర్నూలు.

పై నెంబరు దావాలో అర్జీదారులు/వాదులు, రెస్పాండెంట్లు/ప్రతివాదులు అయిన మీపైన దావాలో తెలిపిన దావా షెడ్యూలు ఆస్తిపై ఇంజంక్షన్ కోరుతూ అర్జీదాఖలు చేసినారు. ఇందులో 2,3 రెస్పాండెంట్లు/ప్రతివాదులు అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 13-11-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అడ్వకేటు ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు అర్జీ మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

Schedule: Vacant House plot bearing plot No.110 C in survey No.138 admeasuring 120 Sq Yards or 1080 Sq Feets, Plotted under L.P.No.431/85,Situated at Indraprastha Nagar, Kallur Village & Mandal,Kurnool Dist.A.P.
Measuring.:
East - West : 18 feets.
North - South: 60 Feets
Bounded on :
East : Plot No.110B.
West : plot No.109 C
North : Plot No.111A and
South : 60 Feet Road.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా : 13-11-2024

యం.డి.వి.జోగయ్యశర్మ
అర్జీదారు పరం అడ్వకేటు, కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.ఎ.నెం. 92/2019 ఇన్ ఓ.యస్.నెం.66/2019

సి.సాయిబాబ. ...అర్జీదారు /వాది

-ఎదురి-

బి.ఎ.సలాం. ...రెస్పాండెంటు/ప్రతివాది

రెస్పాండెంటు/ప్రతివాదికి నోటీసులు

బి.ఎ.సలాం తండ్రి బి.మస్తాన్‌సాహెబ్,
వయస్సు 69 సం.వ్యాపారం,
ఇంటి.నెం.45-18-3836,ఆశోక్‌నగర్,
కర్నూలు సిటి.

పై నెంబరు దావాలో అర్జీదారు/వాది, వై.దామోదర్ అనే అతని దగ్గర నుండి కల్లూరు గ్రామంలోని సర్వే నెం.138,139లో శ్రీనిధికాలనీ, వాసవినగర్, కల్లూరులోని 128 నెంబరు గల ప్లాటును కొనుగోలు చేయటం జరిగింది అప్పటి నుండి షెడ్యూలు ప్లాటు వాది అనుభవంలో వుంది. రెస్పాండెంటు/ప్రతివాది మరియు అతని మనుష్యులు దావాలోని షెడ్యూలు ప్లాటును అక్రమంగా అక్రమించుకోకుండా యాడ్-ఇంటరీం ఇంజక్షన్ కోరుతూ పై కోర్టులో అర్జీదారు అర్జీదాఖాలు చేసినారు, ఇందులో రెంస్పాండెంటు/ప్రతివాది అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 14-11-2024 తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అడ్వకేటు ద్వారా కాని హాజరై మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు అర్జీ మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

Schedule: The Plot No.128 Situated in SY No.138,139 and 136 of Kallur village of Kallur Mandal, Kurnool District, Bounded by the following in the approved under layout plan L.P.No.495/1982,which is within the limits of the Municipal Corporation, Kurnool and also within the limits of now within Sub-Registration of Kallur and Registration District of Kurnool Bounded by the Following.
East : Plot No.135.
West : 50 feet Road.
North : Plot No.127: and
South : Plot No.129.
Measurements of the Plot No.128:
East - West : 60 feet.
North-South : 40 feet.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 14-11-2024

యం.ఆర్.క్రిష్ణ
యస్.పాపన్న
అర్జీదారు పరం అడ్వకేట్లు, కర్నూలు.